## ఎస్సీ వర్గీకరణపై దూకుడు వద్దు

3



keratam.in
www.digital.keratam.in
కెరటం
తెలుగు దినపత్రిక
బుధవారం 16 అక్టోబర్ 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఖమ్మం నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- నిపుణుల కమిటీ సూచనల ప్రకారం రిటైనింగ్ వాల్ డిజైన్
- పేదలకు పునరావాసం కల్పించిన తర్వాత ఆక్రమణల తొలగింపు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రంలోని ఇతర నగరాలకు, పట్టణాలకు మన ఖమ్మం నగరం ఆదర్శంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ సారథి నగర్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన మిగతా 2లో..





## దళితబంధు యూనిట్‌లపై ప్రత్యేక శ్రద్ధ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

4





## పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ

- పలువురికి నివాళులు

3

## సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

2



# ఖమ్మం నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

(మొదటిపేజీ తరువాయి..)

చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలలో అకస్మాత్తుగా భారీ వరదలు వచ్చినప్పటికీ ప్రాణ నష్టం అధికంగా జరగకుండా ప్రజలలో ఉంటూ సేవలు అందించిన ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మున్నేరు వరద, చెరువుల నుంచి వచ్చే వరద పట్టణాన్ని ముంచే పరిస్థితి మరోసారి రాకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి, వరద ఎటు నుంచి వచ్చి ఎలా వెళ్లాలో డిజైన్ చేసేందుకు నిపుణుల కమిటీని నియమించమని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని, భవిష్యత్తులో ఎటువంటి తప్పులు జరగకుండా పకడ్బందీగా వరద నివారణ చర్యలు ప్రభుత్వం చేపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం నిర్మించే మురుగునీటి కాలువల డిజైన్ సైతం పక్కాగా ఉండాలని, మురికి కాలువ నిర్మాణం చివరి వరకు వెళ్లే విధంగా చూడాలని, వీటి నిర్మాణం వల్ల భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రావద్దని మంత్రి ఇంజనీర్లకు సూచించారు. నాలాలు, నీటి ప్రవాహాలలో ఉన్న ఆక్రమణలను తొలగించే సమయంలో మానవతా దృక్పథంతో ఉండాలని మంత్రి తెలిపారు. ఆక్రమణలలో ఉన్న పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు మరో చోట అందించి, వారిని తరలించిన తర్వాత ఆక్రమణలను తొలగించాలని మంత్రి తెలిపారు. ఆక్రమణలు తొలగించిన తర్వాతనే నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఆయా డివిజన్ల లో కార్పొరేటర్లు పేద ప్రజలతో చర్చించి వారికి మెరుగైన పునరావాసం కల్పించి, వచ్చే వర్షాకాలం నాటికి కాలువ నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని మంత్రి అన్నారు. ఖమ్మంలో వరద నివారణ చర్యలకు ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు చేస్తుందని, వీటిని సరిగ్గా వినియోగించుకోవాలని, మురికి కాలువ నిర్మాణాలు నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మురికి కాలువల నిర్మాణాలు పనులు పూర్తి చేసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందని ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సహకరించాలని మంత్రి కోరారు. నగరంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని, చెత్తను కాల్వలో వేయవద్దని మంత్రి ప్రజలకు సూచించారు. ఖమ్మం పట్టణానికి అవసరమైన నిధులు ముఖ్యమంత్రిని అడిగి తీసుకొని వస్తానని, నగరాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ఖమ్మంగా తీర్చిదిద్దాలని, ఖమ్మం నగరంలో మంచి చదువు, వైద్యం, రోడ్లు అందుబాటులోకి రావాలని, ప్రజలంతా ఎటువంటి భేదాలు లేకుండా ఐక్యమత్యంతో ఉండాలని, రాష్ట్రంలోని ఇతర నగరాలకు ఖమ్మం ఆదర్శంగా నిలవాలని, ఇందుకు మనమంతా కృషి చేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మం రూరల్‌లో మంత్రి శీనన్న సమీక్షా సమావేశం



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న పరిస్థితుల పై ఆయా గ్రామాల వారీగా సమీక్షించేందుకు బుధవారం ఉదయం 11గంటల నుంచి గ్రామాల్లోని ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో కూసుమంచిలోని ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పాలేరు నియోజక వర్గ ఎంఎల్‌ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచా ర శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సమీక్ష జరుపుతారని తెలిపారు. కావున ఆయా గ్రామాల్లోని ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు.

# సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి









**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్ అధ్యక్షతన జరిగిన "యంగ్ కమ్యూనిస్ట్ వర్క్‌షాపు" లో ఆయన పాల్గొని ప్రసంగించారు. నేటి యువత సమాజంలో జరుగుతున్న ప్రతీ విషయాన్ని అధ్యయనం చేస్తూ, అవగాహన చేసుకోవాలని ఆయన కోరారు. తమ తమ వ్యక్తిగత జీవితాలలో ఉన్నత స్థానాలకు చేరుకుంటూనే సమాజంలో జరిగే విషయాల పట్ల నిరంతరం స్పందించాలని తెలిపారు. అవసరమైన సందర్భంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలని అన్నారు. రాజకీయ రంగంలో జరుగుతున్న అవినీతిని వ్యతిరేకించాలని కోరారు. సమాజాన్ని, యువతను పక్కదారి పట్టించే మద్యం, గంజాయి, డ్రగ్స్ తదితర వ్యసనాలకు యువత దూరంగా ఉండాలన్నారు. సమాజాన్ని నష్టపర్చే ఈ విషయాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్, అభివృద్ధి యువత చేతిలోనే ఉంటుందని తెలిపారు. భారతదేశంలో 15 నుంచి 35 సం.ల మధ్య వయస్సుల్కెన యువత 40 కోట్ల మంది వున్నారని, ఇది దేశానికి విలువైన సంపద అని అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఇంత పెద్ద సంఖ్యలో యువత లేదని తెలిపారు. వీరు సరైన మార్గంలో నడిచినప్పుడే దేశం సరైన బాటలో నడుస్తుందని, అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కులం, మతం తదితర భావోద్వేగాల ఆధారంగా ప్రజలను విభజిస్తూ రాజకీయాలను నడిపించే వారిపట్ల యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. అటువంటి రాజకీయ పార్టీలకు దూరంగా ఉండాలని తెలిపారు. అప్పుడు మాత్రమే నిజమైన దేశభక్తులుగా యువత ఉండగలుగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. అలా జరగనప్పుడు యువత చెడుమార్గాలు పట్టే అవకాశం ఉంటుందని, అసాంఘిక శక్తులుగా మారే ప్రమాదం కూడా ఉంటుందని అన్నారు. ఇది దేశానికి నష్టదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్ బషీరుద్దీన్, ఎస్.ఎఫ్.ఐ అధ్యక్ష, కార్యదర్శులు పొనుకుల సుధాకర్, తుడుం ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేముల పూర్ణ కుమారునికి మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** ఖమ్మం పట్టణం లో ప్రముఖ గ్రానైట్ వ్యాపారి వేముల రవికుమార్ సోదరుడు వేముల పూర్ణ, మమత దంపతుల కుమారుడు నవీన్ కుమార్ వివాహం రేపు జరగనుండగా మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని రాపర్తి నగర్ నందు ఉన్న వారి నివాసానికి బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు వెళ్లి పెళ్లి కుమారుడుని ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాజీ ఎంపీ నామ కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో పలువురు గ్రానైట్ వ్యాపారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మొండితోక జయకర్, రావూరి శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వర్లు, గొడ్డేటి మాధవరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, కర్నాటి శ్రీను, కొటారి రాఘవరావు, ఉద్యమకారులు దోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేంద్ర, మాజీ సర్పంచ్ శివాజీ పెద్ద గోపవరం, రమేష్ నాయక్, వాకదాని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువజన నాయకులు అబ్బూరి రామన్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

## క్షిపణి పితామహుడు ఎపిజె అబ్దుల్ కలాం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** భారత క్షిపణి పితామహుడు మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా గా పేరొందిన భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా త్రివేణి పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా, శ్రీదేవి క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ లతో కలిసి కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశం రక్షణ వ్యవస్థకు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.

# ఎస్సీ వర్గీకరణపై దూకుడు వద్దు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ విషయంలో దేశంలో ఏరాష్ట్రం లో లేనివిదంగా అత్యుత్సాహం చూపిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అంశాలను, 2011 జనాభ లెక్కల ఆదారంగా పరిగనిస్తామన టం సరికాదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అయినప్పటికి దళితుల స్థితిగతుల అధ్యాయ నానికి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ జినాబా లెక్కలు తీసుకుంటా మని ముఖ్యమంత్రి గారు చెప్పడాన్ని ఎస్సీ వరీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుందని చైర్మన్ జి చెన్నయ్య పేర్కొన్నారు. వర్గీకరణ బస్సు యాత్ర ఖమ్మం చేరుకున్న సందర్భంగా డా బి ఆర్ అంబేద్కర్ భవన్ లో గుంతేటి వీరభద్రం అధ్యక్షతన జరిగిన సభలో జి చెన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 తరువాత ఉన్న అధికారిక జనాభా లెక్కల ఆదారంగా దళితుల స్థితిగతులపై అధ్యయనం చేసి వెనుకబడ్డ కుటుంబాలకు న్యాయం చేయాలనిలి ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేసింది. తెలంగాణ ఏర్పడిన 2014 నుండి 2024 వరకు విద్య ఉద్యోగ సంక్షేమ పదకాలైన మూడెకరాల భూమి, దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మొదలైన వాటిలో ఎవరు ఎక్కువ లబ్ధి పొందారో లెక్కలు తీసి ఇప్పటి వరకు ఎలాంటి లబ్ధి పొందని వెనుకబడిన కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ద్వారా అభివృద్ధి పదం లోకి తీసుకు రావాలని, వర్గీకరణ సాకు తో దళితులను చీల్చి రిజర్వేషన్లను విచ్చినం చేసే కుట్రలను చేయవద్దని చెన్నయ్య సూచించారు. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఎస్సి డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేకపోయారు? ఎస్సీ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేకపోయారో తెలుపాలని చెన్నయ్య ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సాకుగా చూపి మొత్తం ఉద్యోగాల భర్తీనే నిలిపివేసే ఆలోచన తో రేవత్ రెడ్డిగారు ఉన్నట్లు అనిపిస్తుందని చెన్న కయ్య ఆరోపించారు. అంటరాని తనం సామాజిక వివక్షత పునాదిగా భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఆర్థిక పరమైన తేడాలు చూపెట్టి ఎస్సీ లను వర్గీకరణ చేస్తామనటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ ల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో అవసరమే లేదు తెలంగాణలో ఎక్కువ లబ్ధి పొందింది మాదిగలు మాల మంత్రి లేని ఉత్తం కుమార్ రెడ్డి నేతృత్వంలోని మంత్రుల ఉప సంఘాన్ని రద్దు చేయాలి, వర్గీకరణ కాంగ్రెస్ పార్టీ జాతీయ విధానమా? కాంగ్రెస్ విధానం కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నిర్ణయమా? కాంగ్రెస్ విధానం అయితే జాతీయ స్థాయి లో ప్రకటన చేయాలి. కాంగ్రెస్ పార్టీ విధాన మైన కులగణనను వెంటనే జరిపించి 22 శాతం గా ఉన్న ఎస్సీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను వెంటనే పెంచాలి ఈ కార్యక్రమంలో కో చైర్మన్లు పల్లా రాజశేఖర్ లింగాల రవికుమార్ చెరుకు రామచందర్ కరణం కిషన్ బూరుగు వెంకటేశ్వర్లు తల్లమల్ల హుస్సేన్ ఎర్రమల్ల రాములు తాళ్లపల్లి రవి మంత్రి నరసింహయ్య నల్లాల కనకరాజు గోపోజు రమేష్ గిద్దపరం జ్యోతి చెన్నకేశవులు దాసరి శేఖర్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు దామల్ల సత్యనారాయణ మోటపోతుల బాబురావు మేక తొట్టి కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ

- **పలువురికి నివాళులు**





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** ఖమ్మం పట్టణానికి చెందిన ముల్పూరి నారాయణ ఇటీవల మరణించగా మంగళవారం నాడు నగరం లోని బాలాజీ నగర్ నందు ఉన్న వారి నివాసానికి బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు వారి ఇంటికి వెళ్లి వారి కుమారుడు ప్రవీణ్, కుమార్తె ప్రశాంతి తో పాటు వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అలానే ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకుని అక్కడే విశ్రాంతి తీసుకుంటున్న డా.వైవీ రామారావు ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్ ఆంధ్రజ్యోతి, డాక్టర్ మిక్కిలినేని విజయకుమార్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండాకు చెందిన చల్లపల్లి రాధమ్మ ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి రాధమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం, రాధమ్మ కుమారులు సత్యనారాయణ, సీతారామయ్య, నాగేశ్వరరావు, దేవేందర్ రావు, శ్రీనివాసరావు, మనవడు చల్లపల్లి రవితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి నామ తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. నామ వెంట కనకమేడల సత్యనారాయణ, నాదెండ్ల సుధాకర్, మొండితోక జయకర్, రావూరి శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, కర్నాటి శ్రీను, కొటారి రాఘవరావు, వాకదాని కోటేశ్వరరావు, అబ్బూరి రామన్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

# దళితబంధు యూనిట్‌లపై ప్రత్యేక శ్రద్ధ

**వనం నాగయ్య, కెరటం న్యూస్:** లబ్ధిదారులు దళిత బంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంజూరైన దళితబంధు యూనిట్ల స్థితిగతులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లా డుతూ, చింతకాని మండలంలో స్యాచురేష న్ పద్ధతిలో 3 వేలకు పైగా దళిత బంధు యూనిట్ లు మంజూరు చేసుకుని గ్రౌండ్ చేశామని అన్నారు. 800 పైగా దళిత బంధు యూనిట్ లకు రెండో విడత యూనిట్ల గ్రౌండింగ్ త్వరలో చేయనున్నట్లు ఆయన అన్నారు. రెండవ విడతలో మంజూరు చేసిన




దళిత బంధు యూనిట్ లను ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశీలన చేయాలని, దీనికి సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో మంజూరు చేసిన దళిత బంధు యూనిట్లలో పశుసంవర్ధక శాఖకు సంబంధించి 492, వ్యవసాయ యంత్రాంగ లకు సంబంధించి 223, వాహనాలు 430, ఇతర 242 యూనిట్ లు డైవర్ట్ కావడం జరిగిందని, ఇవి ఎక్కడికి డైవర్ట్ అయ్యాయో గమనించా లని, దీనికి గల కారణాలను తెలుసుకోవాల ని అన్నారు. ఈ సమావేశ ంలో ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, చింతకాని ఎంపిడిఓ రామయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నుండి బీజేపీలోకి చేరికలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ గ్రామం నుండి బిజెపి గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి భూక్య నాయక్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు సమక్షంలో టిడిపి నుండి చిన్న సైదులు, శంకర్, వాసు, గోపీచంద్, అన్వేష్, వెంకటేష్, శేఖర్, సైదులు, రాము, తదితరులు బిజెపిలో చేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశం కోసం చేస్తున్నటువంటి సేవలు అలాగే పేద ప్రజల కోసం తీసుకొస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఈ రోజు బీజేపీ



రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు క్యాంప్ కార్యాలయంలో వినోద్ రావు సమక్షంలో బీజేపీ లో చేరడం చాలా సంతోషంగా ఉందని తెలియ జేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలను ఉద్దేశించి వినోద్ రావు మాట్లాడుతూ బీజేపీ లో చేరడం చాలా సంతోషమని బీజేపీ కుటుంబంలోకి స్వాగతం పలుకుతూ ఖమ్మం



రూరల్ మండలంలో బీజేపీ సభ్యత్వాలను మునుపెన్నడూ లేని విధంగా చేయాలని, బీజేపీ ని ఒక శక్తిగా ఎదిగేలా చేయాలని, బీజేపీ, మోడీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకోసం ఏర్పాటు చేసిన సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయి కి చేరేలా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# నూకల నరేష్ రెడ్డి అందరివాడు: ఎంపీ రవిచంద్ర





**ఖమ్మం టౌన్, కెరటం ప్రతినిధి:** బిఆర్ఎస్ నాయకులతో కలిసి నివాళులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకరరావు,సత్యవతి రాథోడ్,రెడ్యానాయక్ తదితర ప్రముఖులతో కలిసి దివంగత నేత నూకల నరేష్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన నరేష్ రెడ్డి దశదిన కర్మకాండ మంగళవారం ఆయన స్వగ్రామం మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ప్రకాష్,మాజీ మంత్రులు హరీష్ రావు, దయాకరరావు సత్యవతి రాథోడ్,రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో పాటు నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. నరేష్ రెడ్డి కుమారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శించారు,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అలాగే, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్,పెద్ది సుదర్శన్ రెడ్డి,రసమయి బాలకిషన్,మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు రావుల శ్రీధర్ రెడ్డి,అంగోతు బింధు తదితరులు నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలుజల్లి నివాళు లర్పించారు.


## సంవత్సరంలో నూకల నరేష్‌రెడ్డికి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు నూకల నరేష్ రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం నాడు దశ దిన కర్మ సందర్భంగా గ్రామం లో జరిగిన సంస్మరణ సభలో బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ మాట్లాడుతూ తన తండ్రి నామ ముత్తయ్య నుండి నూకల రామచంద్రారెడ్డి కుటుంబంతో ఏర్పడిన అనుబంధం, తర్వాత రామ్ సహాయం సురేందర్ రెడ్డి మరియు నూకల నరేష్ రెడ్డి కుటుంబాలతో కొనసాగిందని చెప్పారు. రాజకీయాల్లో వచ్చిన తర్వాత తెలుగు దేశం పార్టీ లో ఆ తర్వాత టీఆర్ఎస్ పార్టీలోకి చేరిన నూకల నరేష్ రెడ్డి, ఆ పార్టీల్లో అభివృద్ధి కోసం క్రియాశీలకంగా పని చేశారని వివరించారు. నరేష్ రెడ్డి మరణానికి పది రోజుల ముందు, ఆయన హైదరాబాద్‌లో నామ ఇంటికి వచ్చి దాదాపు రెండు గంటల పాటు పలు విషయాలపై చర్చించిన విషయాని ఈ సందర్భంగా నామ గుర్తుచేసుకున్నారు. నరేష్ రెడ్డి వ్యక్తిత్వం గొప్పదని, దేవుడు మంచి వాళ్లను ముందుగా తీసుకెళ్తాడని అనే సామెత చందంగా నూకల నరేష్ రెడ్డి ని మన నుండి దూరం అవడం చాలా బాధాకరమన్నారు, ఇలా జరుగుతుందని ఎప్పుడు అనుకోలేదని నామ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మల చెప్పినట్లు, నరేష్ రెడ్డి పదవి లేకపోయినా ప్రజల అభిమానాన్ని పొందారని, ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసమే తపించేవారని పేర్కొన్నారు. పార్టీలో ఉండగా ఆయనకు పదవి ఇవ్వడానికి తాము చేసిన ప్రయత్నాలను గుర్తుచేసుకున్నారు. నరేష్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నామ భగవంతుడ్ని ప్రార్థించారు. నామ వెంట మొండితోక జయకర్, రావూరి శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, కర్నాటి శ్రీను, కొటారి రాఘవరావు, అబ్బూరి రామన్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఆ కుర్చీ మడతబెట్టి
ఓ పాట పాడుకున్నట్టు కాదు
ప్రజాహక్కులు హరించడం
సమయం సందర్భం
సంఘటనమైతే
ఆ రాజ్యపు కుర్చీకిందకి
భూకంపం తెచ్చే
పోరాట పాటా వుంది
ఒక వీరుడు మరణిస్తేనేమి
మరొకడుద్భవించి
విజృంభించుతాడు.

కపిల రాంకుమార్
ఖమ్మం
9849535033



## కోణార్క్ ఎక్స్ప్రెస్‌లో 10 కేజీల గంజాయి పట్టివేత



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో కోణార్క్ ఎక్స్ప్రెస్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఈ తనిఖీల్లో సుమారు 10 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి తెలిపారు.

## పంట పొలాలను క్షేత్ర సాయి పరిశీలన చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

- వరిలో ఎండు ఆకు తెగులును గుర్తించి సస్యరక్షణ చర్యలకు పలు సూచనలు



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 15 దుమ్ముగూడెం:** మండల పరిధి రేగుబల్లి చిన్న నల్లబల్లి పెద్ద నల్లబల్లి ప్రాంతాలలో పంట పొలాలను కె యు కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆర్ శ్రీనివాసరావు బి శివ, సహాయ వ్యవసాయ సంచాలకులు బి సుధాకర్ రావు లు రైతులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వరిలో బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు ఉధృతిని గుర్తించారు. ఆకు చివర నుండి గోధుమ రంగు వర్ణంలో మచ్చలు ఏర్పడి ఆకు చివర నుండి క్రమేపి ఎండి పోయే లక్షణం ఈ తెగులు కలిగి ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ తెగులుకు నివారణగా ముందుగా రైతులు నత్రజని వాడకం నిలిపివేయాలని, పొలంలో నిల్వ ఉన్న నీటిని తీసివేయాలని బ్యాక్టీరియా నివారణకు ప్లాంటా మైసిన్ అనే మందును ఒక గ్రాముని 10 లీటర్ల నీటిలో కలిపి, కోపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాముల మందును 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని లేదా అగ్రి మైసిన్ నాలుగు గ్రాముల మందును 10 లీటర్ల నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు మందులను మార్చి మార్చి వరి దుబ్బు పూర్తిగా తడిసే విధంగా పిచికారి చేయాలని తెలిపారు. గింజ గట్టి పడే దశలో ఉన్న వరి పొలాల్లో ఈ తెగులు సోది మెట్లు రైతులు గుర్తిస్తే ఆందోళన చెందవలసిన అవసరం లేదని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ తోటలను ప్రతి మిర్చి పంటలను శాస్త్రవేత్తలు పరిశీలించి పలు సూచనలు సలహాలు రైతులు రైతులు అందించారు. ఈ సందర్భంగా వారి వెంట దుమ్ముగూడెం వ్యవసాయ అధికారి కె. నవీన్ కుమార్ ఏఈఓ లు హసీనా బాలాజీ వినిలా రైతులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు మహదానందం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** ఖమ్మం నియోజకవర్గం బల్లేపల్లి లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మత్స్య కారులకు చాప పిల్లల పంపిణీ కార్యక్రమ లో భాగంగా 3వ డివిజన్ మరియు 8వ డివిజన్ పరిధిలోని చెరువులో చాప పిల్లలు వదిలిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు విలీన గ్రామ పంచాయితీల అభివృద్ధికి గౌరవ మంత్రి ప్రత్యేక చొరవ చూపించాలి అని కోరిన కార్పొరేటర్ మలీదు జగన్.. కార్పొరేషన్ పరిధిలో ఉన్న డివిజన్ లో మట్టిరోడ్లే అత్యధికం.. కార్పొరేటర్ గా గెలిచి నాలుగు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న గత పాలకుల కక్ష సాధింపుతో డివిజన్ లో అభివృద్ధి చేసుకోలేకపోయా..! ఖమ్మం కార్పొరేషన్ లోనే విలీన గ్రామపంచాయతీ పరిధిలోని డివిజన్ లు అభివృద్ధికి చిరునామాగా నిలవాలి.. గత ప్రభుత్వం వహించిన నిర్లక్ష్యాన్ని దూరం చేస్తూ.. డివిజన్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే స్థాయిలో విలీన గ్రామపంచాయతీ డివిజన్లను అభివృద్ధి చేసుకుందాం.. విలీన గ్రామపంచాయతీలో ప్రతి ఇంటికి ఇంటి నెంబర్ మంజూరు చేసే విధంగా చర్యలు చూపాలని కార్పొరేటర్ల విజ్ఞప్తి మేరకు వెంటనే ఆదేశాలు జారీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బల్లెపల్లి టు బాలపేట సెంట్రల్ లైటింగ్ రోడ్డును పొడిగిస్తూ వెంటనే టెండర్లు పిలుస్తాం... అని ప్రకటించిన మంత్రి తుమ్మల మెడికల్ కాలేజీ భూసేకరణలో భాగంగా భూమిని కోల్పోయిన రైతులకు స్థానిక కార్పొరేటర్లు, మానకొండ రాధా కిషోర్ ఆధ్వర్యంలో నష్టపరిహారాన్ని భర్తీ చేసేందుకు చర్చించాలి.. విజ్ఞప్తి.. రైతుల విజ్ఞప్తి మేరకు బాలపేట టు ఊరు చెరువు మీదగా స్మశాన వాటిక నుండి ఇల్లందు రోడ్డుకు కొత్త రోడ్డు మంజూరు.. త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు మరియు ఇంటి జాగా లేని నిరుపేదలకు ఇంటి జాగాలోను అందిస్తాం... ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ నీరజ, స్థానిక 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్, 8వ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, సాదు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ రైతు నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, మానకొండ రాధ కిషోర్, భూక్యభాష, గౌదుగు నాగయ్య, తాత రఘురాం మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాల్లో వసతులు ఏర్పాటు చేయాలి






**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** క్రీడా ప్రాంగ ణాల్లో అన్నీ విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డూసీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు క్రీడా శాఖా చైర్మన్ ను కోరారు. తెలంగాణా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి కొత్తగూడెం నియోజకవర్గం పర్యటన సందర్భంగా సిఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీలో చైర్మన్, అధికారు లతో పాటు కొత్వాల పాల్గొన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసకాలనీ వద్ద గల క్రీడా ప్రాంగణంను క్రీడా చైర్మన్ సందర్శించారు. టెన్నిస్ కోర్టును, ఆర్చరీ కోర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ లో స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం, వాకింగ్ ట్రాక్, 400 మీటర్ రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని అన్నారు. యువతను క్రీడల వైపు మళ్ళించేలా ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం. పరంధామరెడ్డి, వై. వెంకటేశ్వర్లు, జి. యుగందర్ రెడ్డి, చీకటి కార్తీక్, కబీర్, అన్నం వెంకటేశ్వర్లు, కె. మహిధర్, కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బుధవారం నుండి శ్రీ వేట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు





**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల ంలోని మద్రిగూడెంలోని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం నుండి ఎంతో వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పత్రిక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భ ంగా విడుదల చేసిన కరపత్రంలోని వివరా లు 16 నుండి బుధవారం ధ్వజారోహణం ప్రతి ప్రత్యేక పూజలు 17న హెూమాలు ప్రత్యేక పూజల కార్యక్రమం 12:15 గంట లకు శ్రీవారి కళ్యాణ మహోత్సవం 18 నిత్య హెూమం 19న గరుడ వాహనంపై సేవలు 20 సాయంత్రం కోనేటిలో శ్రీవారి తెప్పోత్సవం 21 పారువేట అశ్వవాహన సేవ 22న దీపోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే శ్రీవారి కరుణాకటాక్షాలకి పాత్రులు కాగలరని తెలిపారు.